క్లుప్తంగా

16న శ్రీరామకోటి జరీపట్టు వస్త్ర ప్రదర్శన

అద్దంకి రూరల్: సత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన నేతన్న నాగరాజు నేసిన పట్టు వస్త్రాన్ని స్థానిక హరిహర గోకులం వేల్ఫేర్ సొసైటీ గోశాలలో ఈనెల16 ఆదివారం ప్రదర్శన ఏర్పాటు చేయనున్నట్లు గోకులం నిర్వాహకుడు గోనుగుంట సుబ్బారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 16 కేజీల బరువు, 180 అడుగుల పొడవు గల వస్త్రంపై రామాయణంలోని 168 చిత్రాలు, 13 భాషలో 32200 శ్రీరామ నామాలు కనబడేలా ఉన్నాయన్నారు. ఈ వస్త్రాన్ని అయోధ్యలో నిర్మాణం జరుగుతున్న భవ్యరామ మందిరంలో కొలువుతీరనున్న సీతారామచంద్రుల సన్నిధి కోసం ప్రత్యేకంగా తయారు చేశారు. అయోధ్య శ్రీరామ మందిరానికి చేరుకోబోతున్న ఈ వస్త్రాన్ని ప్రదర్శన ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అవకాశాన్ని అద్దంకి భక్తులు వినియోగించుకోవాలని కోరారు

పార్టీ నుంచి కోట, యలమంద సస్పెండ్

అద్దంకి: వైఎస్సార్ సీపీ పార్టీ ఆదేశాల మేరకు అద్దంకి నియోజకవర్గానికి చెందిన కోట శ్రీనివాసకుమార్, జాగర్లమూడి యలమందరావును పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి గురువారం ఉత్తర్వుల్లో తెలిపింది. వీరు పార్టీలోనే ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో వారిపై పార్టీ క్రమ శిక్షణ కమిటీ సిఫార్సుల మేరకు అధ్యక్షుడు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.

చెన్నుపల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటు

బల్లికురవ: గ్రామాల్లో కొత్త వ్యక్తుల కదలికలను తెలుసుకుని నేరాలు నియంత్రించేందుకు పోలీసుశాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని చెన్నుపల్లి గ్రామంలో దాతల సహకారంతో నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వైర్‌లెస్ సిస్టమ్‌తో గ్రామ సచివాలయం వద్ద ఒకటి, ఎస్సీ కాలనీలోని వైఎస్సార్ విగ్రహం వద్ద ఒకటి, కొండాయపాలెం వెళ్లే సమీపంలో మరో రెండు ఏర్పాటు చేసినట్లు ఎస్సై వీ.వేమన తెలిపారు. రాబోయో రోజుల్లో అంబడిపూడి, కొమ్మినేనివారిపాలెం, వైదన, కొప్పరపాడు గ్రామాల్లో కూడా దాతల సహకారంతో కెమెరాలు ఏర్పాటు చేయిస్తామని వివరించారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

చీరాల: సచివాలయాల ఉద్యోగులు విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి హెచ్చరించారు. గురువారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో మున్సిపాలిటీలోని 25 వార్డు సచివాలయాల అడ్మిన్లతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల్లో పనిచేసే ప్రతి ఉద్యోగి విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని, విదులను విస్మరించిన అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. సమావేశంలో వార్డు సచివాలయాల అడ్మిన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి కుటుంబానికి అండగా యూటీఎఫ్



చెక్కు అందిస్తున్న యూటీఎఫ్ నేతలు

చీరాల టౌన్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనలతో పాటుగా ఉపాధ్యాయుల కుటుంబాలకు యూటీఎఫ్ ఎప్పుడూ అండగా నిలుస్తుందని బాపట్ల జిల్లా యూటీఎఫ్ నేతలు కె.వీరాంజనేయులు, భిక్షాలుబాబు అన్నారు. ఇటీవల వేటపాలెం మండలం వాకావారిపాలెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న వి.బాబు గుండెపోటుతో మృతిచెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు యూటీఎఫ్ కుటుంబ సంక్షేమనిధి నుంచి రూ.1.50 లక్షల చెక్కును వారి కటుంబ సభ్యులకు గురువారం అందించారు. కార్యక్రమంలో నాయకులు రాజవర్ధన్, రాఘవరావు, సాంబశివరావు, చంద్రారెడ్డి, వీరప్రసాదరావు, సూరిబాబు తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికే గడప గడపకు..

- నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి



ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి

చినగంజాం: ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ పేర్కొన్నారు. గురువారం ఆయన మండలంలోని పెదగంజాం సచివాలయం-2 పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం, మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా పెదగంజాంలో ఆయనకు ఘన స్వాగతం లభించగా ముందుగా ఎస్సీ కాలనీలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కాటంవారిపాలెం, కోడూరి వారిపాలెం, ఆవులదొడ్డి గొల్లపాలెం, పాత గొల్లపాలెం గ్రామాలలో ఆయన ఇంటింటికి పర్యటించారు. పలు సమస్యలను ఆయా గ్రామాల ప్రజలు ఇన్‌చార్జ్ దృష్టికి తీసుకొని రావడంతో ఆయన సంబంధిత అధికారులను పిలిచి చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. ఇందులో భాగంగా ఆయన ప్రతి ఇంటి వాకిట స్వయంగా మా నమ్మకం నువ్వే మా జగన్ స్టిక్కర్‌లను అంటించి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పీ పార్వతి, వైస్ ఎంపీపీ కాటుకూరి బాబురావు, మున్నం నాగేశ్వరరెడ్డి, సర్పంచ్ నక్కల కృష్ణ, ఎంపీటీసీలు ఆమంచి వెంకట సుబ్బారావు, యల్లావుల తిరుపతిరావు, కొండూరి గోవింద్, ఎం రాంబాబు, వడ్లమూడి సాంబశివరావు, కొల్లాటి ఏడుకొండలు, బీసీ సెల్ కన్వీనర్ వీవీఆర్ ప్రసాద్, ఎస్సీ సెల్ కన్వీనర్ పాదర్తి ప్రకాష్, నల్లమోపు సుబ్బారెడ్డి, పల్లపోలు లక్ష్మీనారాయణ, మార్నెళ్ల రామకృష్ణ, శ్రీ రామకృష్ణ, కిలారు వెంకటరావు, పాదిలి రాఘవ, కాపులు శ్రీను, ఫోలయ్య, రామకృష్ణ, రాంబాబు, గడ్డం శ్రీను, యల్లావుల వెంకటేశ్వర్లు, సొసైటీ ప్రెసిడెంట్ ఆసోది వెంకటేశ్వరరెడ్డి, కారంచేడు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, కోకి సుబ్బారెడ్డి, బొడ్డు శంకరరెడ్డి, పీ శ్రీను, దేవా, మేడికొండ సునీల్, కుక్కల వెంకట కృష్ణారెడ్డి, రమణారెడ్డి, బాబు, మాజీ సర్పంచ్ కేవీ రెడ్డి, బొడ్డు జనార్దనరెడ్డి, మాచవరపు మధు, కోడూరి సుబ్బారావు, మరపాల శ్రీరామ్మూర్తి రెడ్డి, సోమయ్య, కే బావయ్య, కోమట్ల సింగారెడ్డి, బాలచంద్ర, సింగారెడ్డి పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

వైఎస్సార్ సీపీ పాలన స్వర్ణ యుగం

- నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం

చీరాల టౌన్: రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నూతన ఒరవడిని సృష్టించారని నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. గురువారం రాత్రి చీరాల మండలంలోని తోటవారిపాలెం-1 సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడికి పథకాలను అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. వార్డులోని సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలిసి వారితో మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధి ఇంటి ముందుకే వచ్చి అందుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. దళారులు లేకుండా నగదు లబ్ధిదారుల ఖాతాలోనే జమ చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి మూడేళ్లుగా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించి బుక్‌లెట్‌ను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నేతాజీ, ఏపీఎం సుబ్బారావు, పంచాయతీ సెక్రటరీ ఇమ్రాన్, ఎస్.కోటేశ్వరరావు, ఆర్‌బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, డి.నాగేశ్వరరావు, వి.శ్రీను, నాగరాజు, సిద్ధు, వెంకటేశ్వరమ్మ, పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సొంతింటి కల సాకారం చేసిన ఘనత జగన్‌దే

- హౌసింగ్ అధికారుల రివ్యూ సమావేశం
- పాల్గొన్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య, మాజీ ఎమ్మెల్యే గరటయ్య



అధికారులతో రివ్యూ నిర్వహిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య, పీడీ

అద్దంకి: రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కల సాకారం చేయడం కోసమే స్థలాన్ని మంజూరు చేసిందని, అందులో తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆర్ అండ్‌బీ బంగ్లాలో ఆయన హౌసింగ్ పీడీ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన రివ్యూ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నియోజకవర్గంలోని, అద్దంకి పట్టణం, మండలం, జే పంగులూరు, సంతమాగులూరు, బల్లికురవ, కొరిశపాడు మండలాల వారీగా ఎక్కడెక్కడ ఎన్ని ఇల్లు మంజూరయ్యాయి.. ఎన్ని ఇల్లు నిర్మించుకున్నారు. ఏయే దశలో ఉన్నాయో అనే విషయాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ గతంలో ఎన్నో ప్రభుత్వాలు రాష్ట్రాన్ని పరిపాలించినా సీఎం జగన్ వల్లే ఎవరూ పరిపాలించలేదన్నారు. ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరూ నిర్మించుకోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాచిన చెంచుగరటయ్య అన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ దాశరధిశర్మ, ఐదు మండలాల ఎంపీడీవోలు, మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఐదు మండలాల హౌసింగ్ ఏఈలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు నియామక పత్రాలు పంపిణీ..

స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లాలో నూతనంగా నియమితులైన అంగన్‌వాడీలకు, ఆయాలకు నియామక పత్రాలను కృష్ణచైతన్య అందించారు. కార్యక్రమంలో మొత్తం మగ్గురు వర్కర్లు, 15 మంది హెల్పర్లకు సంబంధించిన నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో కొరిశపాడు, సంతమాగులూరు ఏసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవోలు కృష్ణకుమారి, సుధ, సూపర్‌వైజర్లు, పార్టీ మండల కన్వీనరర్ జ్యోతి హనుమంతరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. అద్దంకి పట్టణంలో తాగునీటి ట్యాంకర్లను కృష్ణచైతన్య ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ టీ రవికుమార్, మున్సిపల్ చైర్మన్ సెల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్లు దేశు పద్మేశ్, అనంతలక్ష్మి, పార్టీ పట్టణ నాయకుడు కాకాని రాధాకృష్ణమూర్తి, సందిరెడ్డి రమేశ్, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు, ఏఈ రోహిణి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'మా నమ్మకం నువ్వే జగనన్న'



కేవీపాలెంలో పథకాలను వివరిస్తున్న వైస్ ఎంపీపీ వనజ



మార్టూరు ముస్లిం కాలనీలో..



ఇంకొల్లులో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



రామాయపాలెంలో పథకాలు వివరిస్తున్న కన్వీనర్, గృహసారథులు

కారంచేడు/చినగంజాం/యద్దనపూడి/మార్టూరు: ఇంటింటా 'మా నమ్మకం నువ్వే జగన్-జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. ఇంకొల్లు గ్రామంలోని పలు సచివాలయాల పరిధిలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని గురువారం రాత్రి నిర్వహించారు. మండల పార్టీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు ఆధ్వర్యంలో అంకమ్మ కాలని, అంబేడ్కర్ నగర్, డీఎస్‌టి కాలనీల్లో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ మస్తాన్‌వలి, బండ్ల వెంకటసుబ్బారావు, ధనుంజయరాజు, మంగారావు, పూర్ణ, అయ్యప్ప స్వామి, రఫీ, అమ్మిశెట్టి శ్రీనివాసరావు, నాయకులు, ప్రజాప్రతినిధులు, గృహసారథులు, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

✦ యద్దనపూడి ఎస్సీ కాలనీలో ఎంపీపీ పులగం రజనీ ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ అధ్యక్షుడు పాలెపోగు రాంబాబు, మున్నంగి వీరయ్య, సచివాలయ కన్వినర్ గొర్రె సురేష్, తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని పోలూరు గ్రామంలో జెడ్పీటీసీ చుండి లక్ష్మినారాయణమ్మ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ ధూళ్లిపాళ్ల వేణు, వైఎస్సార్ సీపీ నాయకుడు దొడ్డా రవి, వేమన సాంబయ్య, ఎంపీటీసీ షేక్ ఖాసింవలి, దొడ్డా సాంబయ్య , గనిపిశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు.

✦ మార్టూరు ముస్లిం కాలనీలో మండల పార్టీ కన్వీనర్ పఠాన్ కాలేషావలి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు కార్యదర్శి గడ్డం మస్తాన్‌వలి, సులేమాన్, కరీముల్లా, ఎంపీటీసీ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

కారంచేడులో వైస్ ఎంపీపీ ఐనంపూడి వనజ ఆధ్వర్యంలో కొడవలివారిపాలెం, కేశవరప్పాడు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ జగనన్నే మా భవిష్యత్ నిర్వహించి స్టిక్కర్ అంటించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొడాలి మోహనకృష్ణ,నాయకులు గోగులమూడి సతీష్ , ప్రసాద్, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

సంక్షేమాల పథకాలతో సంతోషాలు..

మేదరమెట్ల/అద్దంకి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాల పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని నాయకులు పేర్కొన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల, పమిడిపాడు, రాచపూడి, పీ.గుడిపాడు, తమ్మవరం, బొడ్డువానిపాలెం గ్రామాల్లో నిర్వహించారు. అనమనమూరులో సర్పంచ్ జంపు హరిబాబు, వలంటీర్, గృహసారథితో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

✦ అద్దంకి మండలంలోనూ అలాగే పట్టణంలో సచివాయల కన్వీనర్లు, గృహసారథుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగనన్నే మాభవిష్యత్‌కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. అద్దంకి పట్టణంలోని పలువార్డుల్లో, రామాయపాలెం గ్రామంలో సచివాలయ కన్వీనర్లు ఇంటింటికి తిరిగి జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.



అనమనమూరులో పాల్గొన్న స్థానిక నాయకులు



పోలూరులో సంక్షేమ పథకాలు వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



యద్దనపూడిలో కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ, నాయకులు

రంజాన్ మాసం ఎంతో గొప్పది



ప్రార్థనలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

వేటపాలెం: నియోజకవర్గంలోని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం దేశాయిపేట పంచాయతీ పరిధిలోని ఆబాద్‌నగర్‌లోని బీలాల్ మసీద్‌లో ముస్లింలు ఏర్పాటు చేసిన రంజాన్ ఇఫ్తార్ విందులో నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్ పాల్గొన్నారు. ముందుగా మసీదులో ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు పవిత్రమైన పండుగ రంజాన్ పండుగన్నారు. కార్యక్రమంలో ఖాజా, సుభాని, షరిఫ్, షఫీవుల్లా, ఉస్మాన్‌బాషా, జమ్ములపాలెం సుభానీ, ఖైరుల్లా, మాజీ సర్పంచ్‌లు లేళ్ల శ్రీధర్, కట్టా గంగయ్య, చల్లా రామోహన్‌రావు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

జే.పంగులూరు: షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైన ఘటన మండల పరిధిలోని రామకూరు గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. అందిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ మధ్యాహ్నం సమయంలో ఇంట్లో ఉన్నాడు. ఆ సమయంలో విద్యుదాఘాతంతో మంటలు ఏర్పడి ఇంటిపై కప్పుకు అంటుకున్నాయి. మంటలు ఆర్పేందుకు చుట్టు పక్కల వాళ్లు వచ్చేసరికి పైకప్పు పూర్తి దగ్ధం అయ్యింది. రూ. 50 వేల వరకు ఆస్తినష్టం జరిగిందని వీఆర్‌వో బాపయ్య తెలిపారు. సమాచారం అందుకున్న అద్దంకి అగ్నిమాక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేశారు.

ఎస్సైపై ఇంకొల్లు జెడ్పీటీసీ ఫిర్యాదు

చినగంజాం: మార్టూరు మండలంలో అనుమతులు పొందిన ముగ్గురు గ్రావెల్ లీజుదారులను మార్టూరు ఎస్సై కే కమలాకర్ అక్రమ కేసుల పేరుతో వేధింపులకు గురిచేస్తున్నాడని ఇంకొల్లు జెడ్పీటీసీ సభ్యురాలు భవనం శ్రీలక్ష్మి గురువారం బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్‌కు ఫిర్యాదు చేశారు. ఆమె వివరాల మేరకు.. మండలంలో ఐదుగురు గ్రావెల్ లైసెన్స్ కలిగి ఉండగా వారిలో బొబ్బేపల్లి గ్రామంలో కుంచపు వీరాంజనేయులు, కంది ప్రభాకరరెడ్డి, కోలలపూడి గ్రామంలో చెరుకూరి రామకృష్ణ అనే ముగ్గురు వ్యక్తులకు చెందిన క్వారీలలో గ్రావెల్ తవ్వకుండా చీటికిమాటికి పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కేసులు నమోదు చేస్తూ, బెదిరిస్తున్నట్లు శ్రీలక్ష్మి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. విషయాన్ని పరిశీలించి ఎస్సైపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆమె కోరారు.



సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25431
చీరాల డివిజన్
90101 55593 (చీరాల)
Office mail : sakshiongads@gmail.com

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : ఒంగోలు
37-1-407/12, 2వ లైను, భాగ్యనగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.
స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.
ఇ-వేలం తేది & సమయం: 29-04-2023, ఉ. 11.30 గం.లకు
రిజర్వు ధర: రూ. 42,50,000/-
ధరావత్తు సొమ్ము: రూ. 4,25,000/-
www.canarabank.com
తేది: 11.04.2023, ప్రదేశం: ఒంగోలు
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం: ఒంగోలు
రికవరీ సెక్షన్, డి.నెం. 37-1-407/12, భాగ్యనగర్, 2వ లైన్, ఒంగోలు-523001, ☎ 8332997013
స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన
ఇ-వేలం తేది & సమయం: తేది. 16-05-2023, ఉ. 11.30 గం.లకు
కెనరా బ్యాంక్, సంతమాగులూరు బ్రాంచ్ (13670), ఫోన్: 8328650359
రిజర్వు ధర: రూ. 56,00,000/-
ధరావత్తు సొమ్ము: రూ.5,60,000/-
కెనరా బ్యాంక్, పెద్దారవీడు బ్రాంచ్ (3654), ఫోన్: 96666 07144
రిజర్వు ధర: రూ. 15,15,000/-
ధరావత్తు సొమ్ము: రూ. 1,51,500/-
www.canarabank.com
తేది: 06-04-2023, ప్రదేశం: ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్